అడుగంటిన భూగర్భ జలాలు



సింగంపేట శివారులో ఎండిన వంకాయ తోట

- ఎండిపోతున్న కూరగాయల తోటలు
- దిగుబడి లేక రైతుల ఆందోళన
- ఆదుకోవాలని వేడుకోలు

అమరచింత: అసలే మండుతున్న ఎండలు.. వీటికి తోడు రిజర్వాయర్లు, చెరువులు సైతం నీటి నిల్వలు లేక బీటలు ఏర్పడ్డాయి. దీంతో వ్యవసాయ బోర్లల్లో సైతం భూగర్భ జలాలు అడుగంటడంతో ఆకు కూరలు, కూరగాయల తోటలు ఎండుముఖం పడుతున్నాయి. ఎకరాల కొద్ది సాగుచేసిన కూరగాయల తోటలు కళ్లెదుటే ఎండుతున్నా.. వాటిని కాపాడుకునే ప్రయత్నాలు చేస్తూ పెట్టిన పెట్టుబడిని సైతం రాబట్టుకోలేని పరిస్థితి సింగంపేట రైతులు ఎదుర్కొంటున్నారు. దీంతో లాభాల సంగతి దేవుడెరుగు.. పెట్టుబడి కూడా వచ్చేలా లేదని రైతులు వాపోతున్నారు.

గతానికి భిన్నంగా..

మండలంలోని సింగంపేట గ్రామం చుట్టూ అమరచింత ఎత్తిపోతల కాల్వలు ఉండటంతో గ్రామంలో సీఫేజ్ ఉండేది. వ్యవసాయ బోరు మోటార్లు సైతం నిత్యం సాగునీటిని పుష్కలంగా అందించేవి. ప్రస్తుతం ఎత్తిపోతలకు క్రాఫ్ హాలీడే ఇవ్వడంతో సీఫేజ్‌తో పాటు భూగర్భ జలాలు పడిపోవడంతో వ్యవసాయ బోరు మోటార్లు సైతం వ్యవసాయానికి సాగునీటిని అందించలేక పోతున్నాయి.

200 ఎకరాల్లో కూరగాయల సాగు

సింగంపేటలో రైతులు అత్యధికంగా ఆకు కూరలు, కూరగాయల సాగుపైనే ఆధారపడి జీవిస్తుంటారు. యాసంగి, వానాకాలం పంటల సమయం అనే తేడా లేకుండా సుమారు గ్రామం మొత్తంలో 200 ఎకరాలపైనే ఆకుకూరలు, కూరగాయలు పండిస్తున్నారు. తాము పండించిన కూరగాయలను ఆత్మకూర్, అమరచింత, నర్వ, చిన్నచింతకుంట మండల కేంద్రాల్లో జరిగే వారాంతపు సంతలతో పాటు చుట్టు పక్కల గ్రామాల్లో ఆటోలు, ద్విచక్ర వాహనాల ద్వారా విక్రయాలు సాగిస్తుంటారు.

ఎకరానికి రూ.25వేల నష్టం

ఆకుకూరలతో పాటు వివిధ రకాల కూరగాయల సాగు కోసం ఎకరానికి రూ.25వేల నుంచి 30 వేల వరకు ఖర్చవుతుంది. వేసవి కాలంలో భూగర్భ జలాలు పడిపోవడం కారణంగా పెట్టిన పెట్టుబడి నేలపాలైందని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన కూరగాయలు సాగుచేసిన రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

రెండున్నర ఎకరాల్లో..



రెండున్నర ఎకరాల్లో వంకాయ, చిక్కుడు, టమాటతో పాటు ఆకు కూరలను సాగు చేశాను. ఎకరానికి రూ.30 వేల పెట్టుబడి పెట్టాం. కానీ ప్రస్తుతం సాగునీరు లేకపోవడంతో పంట ఎండిపోతుంది. భూగర్భ జలాలు అడుగంటడంతో బోర్ల నుంచి చుక్క నీరు బయటి రావడం లేదు. దీంతో పంట పూర్తిగా ఎండిపోయి రూ.లక్ష నష్టం కలిగించింది.

– రఘు, రైతు, సింగంపేట

ఆకు కూరల సాగుతో..



బోరు మోటార్ ఉండడంతో మూడు ఎకరాల పొలంలో ఆకుకూరలను పండించి జీవనోపాధి పొందుతున్నాం. ప్రస్తుతం పాలకూర, గోంగూర, తోటకూరలతో పాటు ఇతర కూరగాయల సాగు చేశాను. టమాట తోటకు నీరు అందకపోవడంతో ఎండిపోయింది. ఆకుకూరల పంటలు సైతం ఎండిపోతున్నాయి. దీంతో ఈసారి రూ.రెండున్నర లక్షల పెట్టుబడి నేలపాలైంది. ప్రభుత్వం దయతలచి ఆదుకోవాలి.

– ఈశన్న, రైతు, సింగంపేట

బీజేపీతో రాజ్యాంగానికి పెను ముప్పు



మాట్లాడుతున్న సీపీఐ పట్టణ కార్యదర్శి రమేష్

పెబ్బేరు రూరల్: బీజేపీతో రాజ్యాంగానికి పెను ముప్పు పొంచి ఉందని, ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేసి బీజేపీని బొంద పెట్టాలని సీపీఐ పట్టణ కార్యదర్శి జె.రమేష్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ అన్నారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. బీజేపీ హిందువు, ముస్లిం మధ్య మత విద్వేషం రెచ్చగొడుతుందన్నారు. దేశంలో అనేక మతాల ప్రజలు ఉన్నారని, అందరి హక్కులు, భద్రతను దృష్టిలో పెట్టుకొని రాజ్యాంగం రాశారని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు రాజ్యాంగపరంగా రక్షణ పొందుతున్నారని తెలిపారు. ఈ ఎన్నికల్లో 400 ఎంపీ సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు బీజేపీ కుట్ర పన్నుతుందని ఆరోపించారు. ఇప్పటికే అదానీ, అంబానీలకు దేశాన్ని దోచిపెట్టి పేదలు, రైతులు, కార్మికులకు తీవ్ర నష్టం చేశారని దుయ్యబట్టారు. ఇండియా కూటమిలో భాగస్వామిగా నరేంద్రమోదీని గద్దెదించేందుకు సీపీఐ పోరాటం చేస్తుందన్నారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణలో సీపీఐ కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తోందన్నారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎర్రకుర్మయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరేష్, సీపీఐ నాయకులు చిన్న కుర్మయ్య, రాంబాబు, కొండన్న, చిన్న వెంకటేష్, పల్లె స్వామి, తిరుపతయ్య, నజీర్ ఉన్నారు.

జీపీ భవన నిర్మాణాల బిల్లులు చెల్లించరా?



తెల్లరాళ్లపల్లితండాలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం

పాన్‌గల్: గ్రామ పంచాయతీల్లో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనాల బిల్లులు రాక మాజీ సర్పంచులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భవనాల నిర్మాణాలను త్వరగా చేస్తే బిల్లులు మంజూరులో జాప్యం ఉండదనే ఆశతో అప్పులు చేసి భవనాలు నిర్మిస్తే నేటికీ బిల్లులు రాకపోవడంతో ఇబ్బందులు తప్పడంలేదని వారు వాపోతున్నారు. మండలంలోని తెల్లరాళ్లపల్లితండా, దొండాయిపల్లి గ్రామాల్లో పదవుల్లో ఉన్న సమయంలో ఉపాధి హామీ పథకం ద్వారా ఒక్కొక్క జీపీకి రూ.20 లక్షల నిధులతో ఆయా గ్రామాల సర్పంచులు శాంతమ్మ, శ్యామలమ్మ నూతన భవనాలు నిర్మించారు. అప్పులు చేసిన నిర్మించిన భవనాలకు తాము పదవుల్లో ఉన్న సమయంలోనే బిల్లులు వస్తాయని ఆశించినా.. వారి పదవీకాలం పూర్తై మూడు నెలలు కావస్తున్నా నేటికీ బిల్లులు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు వాపోతున్నారు. తెచ్చిన అప్పులకు మిత్తిలు కట్టలేని పరిస్థితి ఉందని, ప్రభుత్వం స్పందించి జీపీ భవనాల పెండింగ్ బిల్లులు మంజూరు చేసి ఇబ్బందులు తొలగించాలని మాజీ సర్పంచ్‌లు కోరుతున్నారు.

కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యం



నాగల్‌కడ్మూర్‌లో ప్రచారంలో చేస్తున్న డీసీసీ ప్రధాన కార్యదర్శి అయూబ్‌ఖాన్



ఆత్మకూర్‌లో జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణమ్మ

ఆత్మకూర్: ప్రజలను బీజేపీ ప్రభుత్వం మాయమాటలతో మోసం చేస్తోందని కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యమని మహబూబ్‌నగర్ జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణమ్మ అన్నారు. ఆదివారం మండలంలోని గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా హస్తం గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ప్రజలందరూ కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని విశ్వసిస్తున్నారని, రాహుల్‌గాంధీని ప్రధానిగా చూడాలనుకుంటున్నారన్నారు.

సీఎం ఆధ్వర్యంలో మహర్దశ

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు గత పాలకులు తీరని అన్యాయం చేశారని, ప్రజల ఆశీర్వాదంతో జిల్లాకు చెందిన రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయినందున పాలమూరుకు మహర్దశ రానుందని టీపీసీసీ అధికార ప్రతినిధి, రాష్ట్ర గీతకార్మిక డిపార్ట్‌మెంట్ చైర్మన్ కేషం నాగరాజుగౌడ్ అన్నారు. మండలంలోని మూలమళ్ల కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచందర్‌రెడ్డికి మద్దతుగా ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గంగాధర్‌గౌడ్, రహ్మతుల్లా, తులసీరాజ్, నల్గొండ శ్రీను, రాజశేఖర్‌రెడ్డి, సుధాకర్, యుగేందర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సహదేవ్, లక్ష్మన్న, గజేందర్‌రెడ్డి, ఆనంద్‌గౌడ్, కురుమూర్తి, ఆదం, రత్నం, దావీదు తదితరులు ఉన్నారు.

అమరచింత: కాంగ్రెస్ పార్టీ బలపర్చిన మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ పట్టణంలోని శ్రీసయ్యద్‌షా రాజావళి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. ఈమేరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు శ్రీలన్‌గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి అయూబ్‌ఖాన్ మాట్లాడుతూ పాలమూర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే వంశీచంద్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మహేందర్‌రెడ్డి, అరుణ్‌కుమార్, శ్యాం, వెంకటేశ్వర్‌రెడ్డి, విజయ్, పోసిరిగారి విష్ణు, తౌఫిక్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి..

మండలంలోని నందిమళ్లలో బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన పలువురు టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈమేరకు పలువురికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

సీపీఎం ఆధ్వర్యంలో..

వీపనగండ్ల: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవిని గెలిపించాలని కోరుతూ ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులతో పాటు సీపీఎం నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీరయ్యయాదవ్, రవీందర్‌రెడ్డి రాజశేఖర్, సీపీఎం నాయకులు సీహెచ్ వెంకటయ్య, ఆశన్న, మురళీధర్ పాల్గొన్నారు.

రోహిత్ కుటుంబానికి న్యాయం చేయాలి

వనపర్తి టౌన్: రోహిత్ వేముల కుటుంబానికి న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆది డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి రోహిత్ వేముల తన కులం విషయంలో అబద్ధం చెప్పాడని, అందుకే భయపడి చనిపోయాడని 60 పేజీల రిపోర్ట్ కోర్టుకు సమర్పించారని, నాటి బీజేపీ నాయకులు, వీసీ వేధింపుల కారణంగానే రోహిత్ ఆత్మహత్య చేసుకొని చనిపోయాడని వాపోయారు. పోలీసులు రోహిత్ ఆత్మహత్య చేసుకున్నప్పుడు రాసిన లెటర్‌లో వివక్షపై మాట్లాడి, యూనివర్సిటీ గురించి రాసిన అంశాలపై విచారణ జరపకుండా.. రోహిత్ వేముల కులం గురించి రాద్ధాంతం చేశారని దుయ్యబట్టారు. రాష్ట్ర పోలీసులు కేసు రీఓపెన్ చేయడానికి ఆదేశించడం, హై కోర్టులో రిట్ వేయడాన్ని స్వాగతిస్తున్నామని, రాజకీయ అంశంగా కాకుండా రోహిత్ వేములకు న్యాయం చేయడానికి ప్రభుత్వం పూనుకోవాలని కోరారు.

అవినీతి రహిత పాలన మోదీతోనే సాధ్యం



ఎద్దులగేరిలో ప్రచారం చేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు నారాయణ



పాన్‌గల్‌లో జెడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి

పాన్‌గల్: దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలంటే ప్రధాని నరేంద్రమోదీని మూడోసారి ప్రధానిని చేయాలని జెడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కేతేపల్లిలో పార్టీ ముఖ్య నాయకులు, బూత్ కమిటీలతో నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్ గెలుపునకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలన్నారు. అనంతరం పార్టీ కార్యకర్తలు, నాయకులు జెడ్పీ చైర్మన్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కన్వీనర్ అన్వేష్, వెంకటేష్‌యాదవ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి: దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక దశాబ్దాల పాటు పాలించి అవినీతి, కుంభకోణాల్లో కూరుకుపోయిన కాంగ్రెస్‌ను నమ్మొద్దని బీజేపీ జిల్లా అధ్యక్షులు నారాయణ అన్నారు. ఆదివారం వనపర్తి మండలంలోని ఎద్దులగేరిలో ఆయన మండల నాయకులతో కలిసి నాగర్‌కర్నూల్ పార్లమెంటు బీజేపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేశారు. 420 హామీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మూడు నెలలకే ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందని ఎద్దేవా చేశారు. వెంకటేశ్వర్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, పెద్దిరాజు, దేవేందర్, రవి పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో..

బీజేపీ పట్టణ అధ్యక్షుడు బచ్చురాము ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆయా ప్రాంతాల్లో పోతుగంటి భరత్‌ప్రసాద్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. ప్రచారంలో కుమారస్వామి, శ్రీశైలం, సీతారాములు, ఎస్. వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురంలో..

దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నరేంద్రమోదీకి మద్దతు ఇవ్వాలని బీజేపీ జిల్లా నాయకులు బుచ్చిబాబుగౌడ్, ప్రధాన కార్యదర్శి శివశంకర్, ఆశన్న అన్నారు. ఆదివారం ఖిల్లాఘనపుం మండల కేంద్రంలోని దళితవాడలో శివశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న వారు ఇంటింటికీ తిరిగి బీజేపీకి ఓటు వేసి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భరత్‌ప్రసాద్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. దేశంలో అవినీతి లేని సుపరిపాలన అందించడంతో పాటుగా ప్రపంచంలో దేశ ఖ్యాతిని ఇనుమడింపజేసిన నరేంద్రమోదీని మూడోసారి ప్రధానిని చేయాలని కోరారు. మండల ఉపాధ్యక్షులు రాంచంద్రయ్య, వెంకటరమణ, దాసు, బండారి రాజు, రాకేష్ ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..

రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ బీజేపీతోనే సాధ్యమని ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు కొమ్ము చెన్నకేశవులు, జిల్లా నాయకులు గట్టయ్య, వెంకటస్వామి, గట్టుస్వామి, గౌరిపాగ లక్ష్మయ్య, మల్లేష్ అన్నారు. ఆదివారం ఖిల్లాఘనపురంలో బీజేపీ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్‌కుమార్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నర్సింహులు పాల్గొన్నారు.

ఆత్మకూర్: ప్రధానమంత్రి మోదీతోనే దేశ రక్షణ, అభివృద్ధి సాధ్యమని, పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి డీకే అరుణకు గెలిపించాలని నాయకులు కోరారు. ఆదివారం ఆత్మకూర్‌తో పాటు మండలంలోని గ్రామాల్లో బీజేపీ అభ్యర్థికి మద్దతుగా నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పుర ఫ్లోర్‌లీడర్ అశ్విన్‌కుమార్, నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాస్, జిల్లానాయకుడు అనిల్‌గౌడ్, మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు ఆనంద్, బాలకృష్ణ, సద్దల వెంకట్, శ్యాం, సూరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెబ్బేర్ రూరల్: గుమ్మడంలోని దళితవాడలో ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్‌కు మద్దతుగా నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ బీజేపీ అభ్యర్థికి ఓటు వేయాలని ఓటర్లను వారు అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్రగౌడ్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు ప్రకాష్‌శెట్టి, పార్టీ బూత్ కమిటీ నాయకులు సాయికుమార్, శేఖర్, పురుషోత్తం, శ్రీనివాస్‌గౌడ్, రాజు, చిరంజీవి, వీరస్వామినాయుడు పాల్గొన్నారు.




రేచింతలలో..

అమరచింత: కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి మహబూబ్‌నగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి డీకే అరుణను గెలిపించాలని నాయకులు మండలంలోని గ్రామాల్లో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి మేర్వరాజు ఆధ్వర్యంలో నాయకులు కరపత్రాలు ఇంటింటికీ పంచిపెడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో నరాల నారాయణ, వెంకటేశ్వర్లు, మరాఠి అశోక్, భీంరెడ్డి, క్యామ భాస్కర్, హరీష్, మల్లారెడ్డి అనిల్, అంజి, రవి, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

భక్తుల రద్దీ

పెద్దకొత్తపల్లి: నాయనోనిపల్లి మైసమ్మ జాతరకు ఈ ఆదివారం భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మొక్కులు తీర్చుకున్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఆదివారం తెల్లవారుజామునే భక్తులు వచ్చారు.

'జన జాతర'కు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



వీపనగండ్ల నుంచి తరలివెళ్తున్న కాంగ్రెస్ శ్రేణులు

పాన్‌గల్: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎర్రవల్లిలో నిర్వహిస్తున్న రాహుల్‌గాంధీ జన జాతర సభకు ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లారు. పార్టీ మండల నాయకులు వెంకటేష్‌నాయుడు, రవికుమార్, మధుసూదన్‌రెడ్డి, రాముయాదవ్, బ్రహ్మయ్య, పుల్లారావు ఆధ్వర్యంలో ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు భారీ సంఖ్యలో కదిలారు.

వీపనగండ్ల: మండల కేంద్రంతో పాటు కల్వరాల, గోపల్‌దిన్నె తదితర గ్రామాల నుంచి ఆదివారం ఎర్రవల్లి చౌరస్తాలో నిర్వహించిన జనజాతర సభకు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో బయలుదేరారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీరయ్యయాదవ్, అల్వారు వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, చక్ర వెంకటేష్, రమేష్‌గౌడ్, భాస్కర్, బండారి రాముడు తదితరులు పాల్గొన్నారు.

మాయమాటలు నమ్మి మోసపోవద్దు



మాట్లాడుతున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



అజ్జకొల్లులో మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వర్‌రెడ్డి

పెబ్బేర్ రూరల్: బీజేపీ, కాంగ్రెస్‌పార్టీ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని.. కారు గుర్తుపై ఓటేసి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి మండలం సవాయిగూడెం, చందాపూర్‌లో, పెబ్బేరు మండలంలోని గుమ్మడం, కొత్తసూగూరు, సూగూరు గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తాను నమ్మిన వారు పదవులు, ఆస్తులు, అంతస్తులు కూడగట్టుకొని అధికారం కోసం పార్టీలు మారారని.. అలాంటి వారితో జాగ్రత్తగా ఉండాలన్నారు. బీఆర్ఎస్ పాలనలో గ్రామాలను ఎంతో అభివృద్ధి చేశామని.. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ మాటలు నమ్మి మోసపోయిన ప్రజలు ప్రస్తుతం సంక్షేమ పథకాలు అందక అరిగోస పడుతున్నారని తెలిపారు. రైతుబీమా, రైతుబంధు, పంట రుణమాఫీ, కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్టు, ఆసరా పింఛన్లు, ధాన్యం కొనుగోలు కాంగ్రెస్ ప్రభుత్వంలో మాయమయ్యాయని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, మండల అధ్యక్షుడు మాణిక్యం, సింగిల్‌విండో అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి, నాయకులు రవిప్రకాష్‌రెడ్డి, నర్సింహ, మహేశ్వర్‌రెడ్డి, చెన్నారెడ్డి, సంపత్‌కుమార్‌రెడ్డి, చిట్యాల రాము, చందాపూర్ కురుమూర్తి, మల్లయ్య, ఏర్పుల తిరుపతయ్య, మనోహర్, ప్రతీష్‌గౌడ్, ఆనంద్, వెంకటేష్, నాగరాజు, శ్యాంయాదవ్, రామకృష్ణ, అంజినాయుడు, పెబ్బేరు మండల అధ్యక్షుడు వనం రాములుయాదవ్, వైస్ చైర్మన్ కర్రెస్వామి, వడ్డె రమేష్, గునమోని పరశురాం తదితరులు తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం: కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమానికి తూట్లు పొడిచి, ప్రజలను నిలువునా ముంచిందని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంతో పాటు దుప్పల్లి, అజ్జకొల్లు, దంతనూరు, కొన్నూరు తదితర గ్రామాల్లో మహబూబ్‌నగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కృష్ణయ్యయాదవ్, నాయకులు విజయేందర్‌రెడ్డి, బాలమణెమ్మ, కోఆప్షన్ సభ్యుడు చాంద్‌పాష, మండల అధ్యక్షుడు యాదగిరి, ప్రవీణ్‌రెడ్డి, బాలు, మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి: కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఖిల్లాఘనపురం మండల ఇన్‌చార్జ్ నందిమల్ల అశోక్, జెడ్పీటీసీ సభ్యుడు సామ్యానాయక్, మండల అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య అన్నారు. బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ ఆదివారం ఖిల్లాఘనపురంలో ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో చిన్న అంజనేయులు, వెంకటేష్, సత్యం, బుచ్చిబాబుగౌడ్, చెన్నయ్య, గోపాల్, అంజనేయులు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట రూరల్: కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండలంలోని మిరాసిపల్లి, విలియంకొండతండాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భీసం చెన్నకేశవరెడ్డి, గాడీల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్: గ్యారంటీలు లేని హామీలతో కాంగ్రెస్, మతోన్మాద బీజేపీతో రాష్ట్ర ప్రజలకు నష్టమే మిగిలిందని ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ శ్రీధర్‌గౌడ్, వైస్‌ఎంపీపీ కోటేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ అన్నారు. ఆదివారం మండల వ్యాప్తంగా కారు గుర్తుకు ఓటువేసి బీఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండ్ల రామకృష్ణ, కొత్త బోయశేఖర్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల తోడ్పాటుతో రూ.1.90 లక్షల విద్యానిధి



సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

వీపనగండ్ల: మండలంలోని తూముకుంట జిల్లా పరిషత్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సహకారంతో రూ1.90లక్షల విద్యానిధిని ఏర్పాటు చేశారు. పాఠశాల ఆవరణలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఎవరైనా మరణిస్తే వారి పిల్లల విద్యాభ్యాసం కోసం ఈ నిధి నుంచి సహకారం అందించాలని తీర్మానించారు. 1991–92 విద్యా సంవత్సరంలో తూంకుంట పాఠశాలలో చదివిన విద్యార్థులు ఆనాటి గురువులైన తలకంటి నారాయణరెడ్డి, బాలకృష్ణరాజు, కాంతారెడ్డి, ధర్మారెడ్డి, గాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నర్సింహారెడ్డి, లోకనాథం, గాలయ్యను శాలువలతో ఘనంగా సన్మానించారు. విద్యానిధి కోసం రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు తలకంటి నారాయణరెడ్డి రూ.10 వేల ఆర్థికసాయం అందించారు.కార్యక్రమంలో రవీందర్‌రెడ్డి, బాలస్వామి, విజయ్‌కుమార్, సాయీశ్వర్, చంద్రయ్య, శ్రీదేవి, సునంద పాల్గొన్నారు.

మాదిగల ఆత్మగౌరవ సభను విజయవంతం చేద్దాం

వనపర్తి: జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించే బీఆర్ఎస్ ఆత్మగౌరవ సభను విజయవంతం చేసేందుకు ఖిల్లాఘనపురం మండలంలోని గ్రామాల మాదిగలు తరలిరావాలని జిల్లా దళిత నాయకుడు పానుగంటి సురేష్, తిర్మలాయపల్లి తిరుమలేష్, రాములు, శేఖర్ అన్నారు. ఆదివారం ఖిల్లాఘనపురం మండల కేంద్రంలో వారు విలేకర్లతో మాట్లాడుతూ వనపర్తిలోని రాజనగరం రోడ్డులో ఉన్న ఓ ఫంక్షన్ హాల్‌లో సోమవారం ఉదయం 9 గంటలకు ఆత్మీయ సమావేశం ఉంటుందన్నారు.

క్లుప్తంగా

కనిమెట్టలో హోం ఓటింగ్



కొత్తకోట రూరల్: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ఎన్నికల అధికారులు దివ్యాంగులు, వృద్ధులు ఓటు వేసేందుకు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఇంటికి వెళ్లి ఓటు వేయించే విధానాన్ని తీసుకొచ్చారు. ఎన్నికల సిబ్బంది ఆదివారం మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలోని కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామంలో హోం ఓటింగ్ ద్వారా దివ్యాంగుడితో ఓటు వేయించారు. కార్యక్రమంలో బీఎల్ఓ సువర్ణ, ఎన్నికల అధికారులు తదితరులు ఉన్నారు.

ఓటరు స్లిప్‌ల పంపిణీ

పెబ్బేర్ రూరల్: శ్రీరంగాపూర్ మండలంలోని తాటిపాములలో ఆదివారం బీఎల్ఓలు ఇంటింటికీ ఓటర్ స్లిప్‌లను పంపిణీ చేశారు. పోలింగ్ రోజున ఓటర్ స్లిప్‌తో పాటు 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒక గుర్తింపు కార్డు తీసుకొని కేంద్రానికి రావాలని, ప్రతి ఓటరు తప్పక ఓటు వేయాలని వారు ఓటర్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బీఎల్ఓలు సంగీత, చెన్నమ్మ పాల్గొన్నారు.

ఎన్నికల కోఆర్డినేటర్‌గా కృష్ణయ్యగౌడ్



వీపనగండ్ల: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల కమిటీ కోఆర్డినేటర్‌గా సంగినేనిపల్లికి చెందిన కాటమోని కృష్ణయ్యగౌడ్‌ను ఆదివారం నియమించారు. పార్లమెంట్ పరిధిలో విద్వేష ఉపన్యాసాలు, ఘర్షణ, రెచ్చగొట్టే పరిస్థితులు, ప్రత్యర్థి పార్టీల అవకతవకలను గమనిస్తూ ఎప్పటికప్పుడు ఎన్నికల కమీషన్ దృష్టికి తెలియజేసే విధంగా కృష్ణయ్యగౌడ్ నియమించినట్లు తెలిపారు.

విద్యార్థికి సన్మానం



అమరచింత: పదో తరగతి ఫలితాల్లో 9.8 జీపీఏ సాధించిన అమరచింత విద్యార్థిని నుజాహత్‌ను ఆదివారం జామీయా మసీదు కమిటీ, అంబేడ్కర్ జాతర కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులు అన్సారీ, ఖాసీం, రఫీక్, తౌఫిక్, పాషా, అంబేడ్కర్ జాతర కమిటీ జిల్లా కార్యదర్శి విజయ్ పాల్గొన్నారు.

కార్ల్‌మార్క్స్ సిద్ధాంతాలు ఆదర్శనీయం



వనపర్తి టౌన్: కార్ల్‌మార్క్స్ ప్రపంచంలో బానిస జీవితాల విముక్తి కోసం ఎనలేని కృషి చేశాడని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రామిక, కార్మిక, నిమ్నకులాల హక్కుల సాధనకు నిరంతరం పోరాటం చేశాడని ప్రజావాగ్గేయకారుడు రాజారామ్‌ప్రకాశ్ కొనియాడారు. కారల్ మార్క్స్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో టీజేఏసీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ సతీష్‌యాదవ్, కవి గిరిరాజాచారి, గంధం నాగరాజు, నాగరాజుచారి, అశోక్ చారి, ప్రకాష్ చారి, ఆర్టీసీ జేఏసీ నాయకుడు వహీద్ తదితరులు పాల్గొన్నారు.

అమరచింత: పెట్టుబడి దారి సిద్ధాంతం, శ్రమ దోపిడి గురించి చెప్పిన కారల్ మార్క్స్ ప్రపంచం ఉన్నంత వరకు జీవించి ఉంటారని సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు అన్నారు. పట్టణంలో సీపీఐ మండల, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మార్క్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి అబ్రహం ,భాస్కర్, శ్యాంసుందర్, కుతుబ్, మల్లేష్, ఎర్రన్న, నిస్సార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

పెబ్బేర్ రూరల్: శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా.చిన్నారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు, జెడ్పీటీసీ సభ్యుడు రాజేంద్రప్రసాద్‌యాదవ్, ఏఐసీసీ కోఆర్డినేటర్ డా.ఆదిత్యరెడ్డి సమక్షంలో ప్రస్తుత మాజీ సర్పంచ్ వినిలారాణి, సింగిల్ విండో వైస్ చైర్మన్ వెంకటస్వామి, బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు మహేష్‌గౌడ్ ఆధ్వర్యంలో 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో రాములుయాదవ్, విష్ణు, రామచందర్, కుమ్మరి గోవింద్, రామచంద్ర, మద్దిలేటి, రామరాజు, శ్రీను, రమేష్, గంగన్న, సోప్పరి రమేష్, గంగాధర్, సురేష్ పాల్గొన్నారు.

